మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్
# చెక్కుల అందజేత



రాజాపూర్,డిసెంబరు 22 ప్రభాతవార్త: బాదేపల్లి సింగిల్‌విండో పరిధిలో రూ. 1.87 కోట్లతో 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బాదేపల్లి సహకార సంఘం రైతుల సేవలో ముందు వరుసలో నిలుస్తోందని, రైతులకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలతో పాటు సీజన్ వారిగా వానాకాలం, యాసంగికి కావాల్సిన విత్తనాలు, ఎరువులను సంఘం ద్వారా రైతులకు అందజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. నేడు బాదేపల్లి సహకార సంఘ పరిధిలో నాగసాల గ్రామంలో రూ. 1.87 కోట్లతో 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జడ్చర్ల ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు పట్టణంలోని చంద్ర గార్డెన్‌లో జడ్చర్ల పరిధిలోని ఆయా గ్రామాలు, పట్టణానికి చెందిన (130) మందికి రూ. 1.35 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లబ్దిదారులకు అందజేశారు. అలాగే క్రిస్మస్ పండగ సందర్భంగా పలువురు క్రిస్టియన్ సోదరీమణులకు తెలంగాణ ప్రభుత్వం నుండి క్రిస్మస్ గిఫ్ట్‌లను పంపిణీ చేశారు.

## నిత్యావసర వస్తువులు
# పారదర్శకంగా సరఫరా చేయాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 22 ప్రభాతవార్త: రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సరఫరా చేస్తున్న సరుకులు పారదర్శకంగా పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కేంద్రంతో పాటు నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామాలలో చౌకధర దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌకధర దుకాణాల్లో లబ్దిదారులకు అందుతున్న సేవలు, తూకము, బయోమెట్రిక్ యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులకు అందుతున్న సేవలను ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం తదితర సరుకులు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. రేషన్ దుకాణంలో నిబంధనల ప్రకారం బయోమెట్రిక్ విధానం, ఐరిష్, మాస్టర్స్ స్టాకు సంబంధిత వివరాలను డీలర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల పౌరసేవల సూచిక బోర్డును పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో - మిగతా2లో..



## మంత్రి హరీష్‌రావును కలిసిన మాజీ ఎంపి మంద జగన్నాథం



ఇటిక్యాల,డిసెంబరు 22 ప్రభాతవార్త: ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీఎంపి మంద జగన్నాథం గురువారం ఉదయం హైదరాబాదలోని మంత్రి హరీష్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై, అలాగే రాజకీయ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనువడు, తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి ఈనెల 9న ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాని, ఆయన రాకవల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి హరీష్‌రావుతో మాజీ ఎంపి జగన్నాథం వివరించారు.

# వలసల జిల్లా.. పచ్చబడ్డది..!



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

- దేశంలో పేద ప్రజలకు వైద్యం అందించడంలో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది
- పాలమూరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అద్భుతమైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం
- అధికారులు, ప్రజాప్రతినిధులు అందరం కలిసి పేద ప్రజలకు ఇంకా మంచి వైద్యం అందిద్దాం
- రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు

ఒకప్పుడు వలసలకు, ఆకలికి, పేదరికానికి మారుపేరుగా నిలిచిన పాలమూరు ఇప్పుడు పచ్చబడిందని, గతంలో వలస వెళ్లిన ప్రజలు తిరిగి జిల్లాకు వాపస్ రావటమే కాకుండా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల నుండి పనికోసం ఇక్కడికి వలస వచ్చే పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ స్థానంలో 300ల కోట్లరూపాయల వ్యయంతో నిర్మించనున్న 1000 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత మొట్టమొదటి మెడికల్ కళాశాల మహబూబ్‌నగర్‌కే ఇచ్చామని, ఒకే జిల్లాలో 3 వైద్య కళాశాలలు ఉన్న ఘనత దేశంలో ఏ జిల్లాకు లేదని, అది ఉమ్మడి పాలమూరు జిల్లాకు దక్కిందని అన్నారు.

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 22 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాకు నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రూ50కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక ఈవిద్యా సంవత్సరం నుండే పారా మెడికల్ (బిఎల్‌టి)లో 6 కోర్సులను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న 969 వైద్య పోస్టులను ఈ నెలాఖరులోపు భర్తీ చేయనున్నారని, అదేవిధంగా 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చామని, రెండు నెలల్లో వాటి భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని, అప్పుడు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలలోని మెడికల్ కళాశాలలో ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని మంత్రి వెల్లడించారు. దేశంలో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్న 3వ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, వివిధ పథకాలలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉందని మంత్రి తెలిపారు. ఎంబిబిఎస్ సీట్ల విషయంలో దేశవ్యాప్తంగా గడిచిన ఎనిమిదేళ్లలో 71 శాతం పెరిగితే, తెలంగాణలో 127 శాతం ఎంబిబిఎస్ సీట్లు పెరిగాయని, అదేవిధంగా మెడికల్ పిజి సెట్లలో దేశవ్యాప్తంగా 68 శాతం పెరిగితే తెలంగాణలో 112 శాతం పెరిగాయని తెలిపారు. మహబూబ్‌నగర్‌జిల్లాలో మెడికల్‌కళాశాల, నర్సింగ్ కళాశాలతో పాటు, పారా మెడకల్ కోర్సులు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ సీట్లను కూడా మంజూరు చేస్తామని, రాష్ట్రంలో వైద్యులు బాగా పనిచేస్తున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే పాలమూరు ఇంకా పచ్చబడుతుందని, కృష్ణానది జలాల్లో వాటాలను కేంద్ర ప్రభుత్వం తేల్చాలని, తద్వారా నికర జలాలు.. - మిగతా2లో..



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు



ప్రజలతో కలిసి మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



## కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం



నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,డిసెంబర్ 22, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం సభ్యులు సందర్శించారు.న్యాక్‌బృందం సభ్యులు డాక్టర్ ప్రవీణ్ త్రివేది మాజీ వైస్ చాన్సిలర్ రాజస్థాన్, డాక్టర్ భాస్కర్ జైస్వాల్ పూణే, డాక్టర్ వినయ్ ఆనంద్ బౌరోయ్ (డెహ్రాడూన్)లను కళాశాల విద్యార్థులు,అధ్యాపకులు డప్పు మేళాలతో భాజ భజంత్రీలతో ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, మరి యు ఉన్నత విద్య మండలి సహాయ సంచాలకులు డాక్టర్ రాజేందర్ సింగ్‌లు హజరయ్యారు. - మిగతా2లో..

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : జిల్లా ఎస్పీ



వంగూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కే.మనోహర్ అన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐ పనితీరు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు నిఘా విధిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి పోలీస్ సేవలను అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో సైతం - మిగతా2లో..

## వనపర్తి జిల్లాలో బీజేపీ పార్టీని పటిష్టం చేయాలి : దుబ్బాక ఎమ్మెల్యే



వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయానికి గురువారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వచ్చారు. ఆయనకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ,జిల్లాఅధ్యక్షుడు ఎ.రాజవర్ధన్‌రెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షులు రామ్మోహన్, జిల్లా కార్యదర్శి పరుశురాం, పట్టణ ప్రదాన కార్య దర్శి సూగూరు రాము, రాయన్న సాగర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి - మిగతా2లో..

# రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే పెంచాలి..

- 8 సంవత్సరాలుగా రూ.70తోనే సరి పెడుతున్న ప్రభుత్వం..
- అన్ని రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ లో కూడా కమీషన్ పెంచాలి..
- మరణించిన రేషన్ డీలర్లకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి..
- మంత్రి గంగుల కమలాకర్ కు వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల విజ్ఞప్తి..



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న జిల్లా రేషన్ డీలర్లు

పెద్దమందడి,డిసెంబర్ 22 ప్రభాతవార్త: తెలంగాన రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న రేషన్ డీలర్లకు కమీషన్ పెంచి తమను ఆదుకోవాలని వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఈనెల వనపర్తి జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు వినతిపత్రి అందజేశారు. గత 8సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వం క్వింటాళుకు కేవలం రూ.70 మాత్రమే ఇస్తున్నారని ఇందులో షాపుకు కిరాయి, హమాలీ, హెల్పర్ చార్జీలకు కమీషన్ డబ్బులు ఏమాత్రం సరిపోవడం లేదని వారు మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో క్వింటాళుకు రూ.220 కమీషన్ ఇస్తున్నారని దేశంలోని మిగతా రాష్ట్రాల్లో క్వింటాళుకు రూ.200 నుండి 300 వరకు కమీషన్ ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న కమీషన్ తో కుటుంబాలు గడవక రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని తమిళనాడు, కేరళ లో రేషన్ డీలర్లకు నెలసరి వేతనం ఇస్తూన్నారని వారు గుర్తు చేశారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, విద్యా , వైద్యం ఖర్చులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ పెంచి ఆదుకోవాలని లేనిపక్షంలో ఒక్కో డీలర్ కు రూ.30వేల వేతనం - మిగతా2లో..

# డ్యామిట్ కథ అడ్డం తిరిగింది!

- భరత్‌ప్రసాద్‌కు దక్కని జెడ్పీ పీఠం
- అనుహ్యంగా శాంతకుమారిని వరించిన జెడ్పీ చైర్మన్ పదవి
- రాత్రికి రాత్రే మారిన రాజకీయ సమీకరణాలు
- అంతా భరత్ అనుకున్నారు... సీల్డ్ కవర్‌లో పేరు మాత్రం శాంతకుమారిది
- చక్రం తిప్పిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- బీఆర్ఎస్ అధిష్టానంపై సర్వత్రా విమర్శలు




జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 22, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎన్నికల్లో కథ అడ్డం తిరిగింది. ప్రగతి భవన్‌లో రాత్రి వరకు జరిగిందొకటి... జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల్లో జరిగింది మరోకటి. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను ప్రగతి భవన్‌కు పిలిపించుకొని కేటీఆర్ మంత్రి నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి దిశా, నిర్ధేశం చేసి మాజీ మంత్రి, ప్రస్తుత నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు కుమారుడు, కల్వకుర్తి జెడ్పీటీ సీ పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానం జిల్లా ఎమ్మెల్యేలకు, జెడ్పీటీసీలకు ఆదేశించింది. కానీ రాత్రికి రాత్రే సీనంతా మారిపోయింది. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆది నుంచి భరత్‌ప్రసాద్‌కు జెడ్పీ చైర్మన్ పదవి కట్టబెట్టడంలో సుముఖంగా లేని ఆయన రాత్రికి రాత్రి చక్రం తిప్పి సీనంత మార్చివేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు తోడుగా జిల్లా ఎమ్మెల్యే తోడు రావడంతో అనూహ్యంగా భరత్‌ప్రసాద్ చైర్మన్ పదవి నుంచి అవుట్ కావడం, ఊర్కొండ మండల జెడ్పీటీసీ శాంతకుమారి పేరు తెరపైకి రావడం, అధిష్టానం కూడా సీల్డ్ కవర్‌లో శాంతకుమారి పేరును ప్రతిపాదించడంతో ఒక్కసారిగా కథంతా తారుమారైంది. అప్పటి వరకు ఉదయం 11 గంటల వరకు జెడ్పీ చైర్ పర్సన్ భరత్‌ప్రసాద్ ఎన్నిక లాంఛనమే అనుకున్న వారంతా సీల్డ్ కవర్ ఓపెన్ కాగానే హతసులయ్యారు. ఏదీ ఏమైనాప్పటికి నాగర్‌కర్నూల్ - మిగతా2లో..

## జీసస్ బాటలో
# ప్రతి ఒక్కరూ నడవాలి..

- రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించి అందరిని ఆదరిస్తుంది..
- క్రిస్టియన్లకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..
- చిన్నారులకు, భావితరాలకు మంచిని పెంచే విధంగా వారిని తీర్చిదిద్దాలి..
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష.



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి



క్రిస్మస్ కేక్ చేస్తున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించి అందరిని ఆదరిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ విందుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియప్లకు గిఫ్ట్ ప్యాక్‌లు, దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. క్రిస్టియన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్లందరికి మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ క్రిస్టియన్ కమిటీ భవనం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేసి, మున్సిపాలిటీ నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గత సంవత్సరం కరోనా ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని మతాలకు చెందిన నిరుపేదలకు బతుకమ్మ చీరల పంపిణీ, ముస్లింలకు, క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాక్ కు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఆమె సూచించారు. ప్రభుత్వం క్రిస్టియన్ లకు వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. జీసస్ ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని, ప్రేమ కరుణ కలిగి ఉండాలని చెప్పడం జరిగిందని ఆమె అన్నారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని చిన్నారులకు బావితరాలకు మంచిని పెంచే విధంగా వారిని తీర్చిదిద్దాలని ఆమె తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, డి.వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని కాళి క్రాంతి, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, కమిటీ సభ్యులు ఇస్సాక్, సుకన్య, మార్టిన్, జయానందం, ప్రభాకర్, విశ్వబాబు, ఏసుదాసు, మనోహర్, దయాకర్, కోళ్ల వెంకటేష్, జిల్లా అధికారులు, చర్చ్ పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, సిబ్బంది, క్రిస్టియన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతాంగం..

- ఒక సీజన్ లోనే రూ.కోటి 20లక్షల వేరుశనగ దిగుబడిని సాధించిన వనపర్తి రైతాంగం..
- రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఈధుల చెరువు, నందిమళ్ల గడ్డ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి..



పూలు చల్లి మినీ లిఫ్టును ప్రారంభిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మినీ లిఫ్టు దగ్గర నాయకులతో మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 22 ప్రభాతవార్త: గత పాలకులు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన 8ఏళ్ల రైతు సంక్షేమ పాలనలో రైతాంగం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి మండలం ఈదుల నుండి మెట్టుపల్లి నందిమల్ల గడ్డకు రూ.92లక్షల వ్యయంతో 300ఎకరాల సాగు విస్తీర్ణం కోసం నిర్మించిన మినీ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒక్క సీజన్ లోనే రైతులు రూ.1కోటి 20లక్షల విలువ చేసే వేరుశనగ దిగుబడిని సాధించారని వనపర్తి పట్టణానికి సమీపాన ఉన్న వ్యవసాయ భూముల్లో సాగు నీటి రాకతో కూరగాయలు, వేరుశనగ సాగు అత్యధికంగా సాగౌతుందని అన్నారు. 2014 లో 68లక్షల మెట్రిక్ టన్నులు ఉన్న వరి ధాన్యం ఉత్పత్తి 8ఏళ్లలో 2.5కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగిందని అన్నారు. 8ఏళ్లలో సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాల వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. వానాకాలం యాసంగి పంటలతో రైతు కూలీలకు చేతి నిండా పని లభిస్తుందని అన్నారు. పల్లెలు పచ్చబడితేనే ప్రగతి సాధ్మవుతుందని గుర్తించి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు, రైతు భీమా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సాగునీటి సదుపాయం మూలంగా పెద్దఎత్తున సాగు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పతకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామని అన్నారు. 60%మంది ఆదారపడ్డా వ్యవసాయ రంగానికి చేయూతనివ్వడం పాలకుల బాద్యత అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ఆలోచనలు దేశానికే దిక్సూచి అని మంత్రి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం..

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** గణితశాస్త్ర దినోత్సవ సందర్భంగా స్కాలర్స్ కళాశాలలో శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నివాళి అర్పించారు. గణిశాస్త్రంలో విశేష కృషిచేసిన శ్రీనివాస్ రామానుజన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలను సమస్యలను థియరిని అధ్యాపకులు కొనియాడారు. శ్రీనివాస్ రామానుజన్ గణితశాస్త్ర ప్రపంచంలో అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించాలని అతికిష్టమైన సంఖ్యను కూడా సరళంగా సాల్వ్ చేయగలిగిన సిద్ధాంతాలను రామనుజాన్ ప్రతిపాదించాలని వారు చెప్పారు. వారు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ఇప్పటికీ అంతర్జాతీయ రంగంలో ఆమోదింపబడుతున్నాయని ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ సొసైటీ మెంబర్ గా రామానుజన్ ను గుర్తించిన విషయం ఈ సందర్భంగా వారు ఉదాహరించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు డా.పి.జగదీశ్వర్,డా.జి.వంప్రసాద్‌రావు,ప్రిన్సిపల్‌శ్రీధర్, అధ్యాపకులు డా.నాయకంటి నరసింహాశర్మ, సుదర్శన్ గౌడ్, అనిల్ కుమార్, రాఘవేందర్, చంద్రశేఖర్ గౌడ్, పరమేశ్వర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్‌బాల్ సీనియర్ నేషనల్స్ సంతోష్ ట్రోఫీకి ఎంపికైన పెబ్బేరు క్రీడాకారుడు..

**పెబ్బేరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ఫుట్‌బాల్ సీనియర్ నేషనల్స్ సంతోష్ ట్రోఫీకీ వనపర్తి జిల్లా చరిత్రలోనే మొట్టమొదటి సారిగా పెబ్బేరుకు చెందిన క్రీడాకారుడు ఎం.డి.ఆసిఫ్ ఎంపికైనట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 24 నుంచి 2023, జనవరి 02 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగనున్న ఈ పోటీలకు వనపర్తి జిల్లా పెబ్బేరుకు చెందిన ఆసీఫ్ రాష్ట్రం తరుపున తెలంగాణ జట్టులో పాల్గొననున్నారని తెలిపారు. తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్స్ లో పాల్గొనబోయే జట్టు కోసం గత 15రోజులుగా హైదరాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన సెలక్షన్స్‌లో 150 మంది పాల్గొనగా 20మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. అందులో మన జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు సెలక్షన్ లో పాల్గొనగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పెబ్బేరుకు చెందిన ఎండి. ఆసిఫ్ ఎంపిక కావడం సంతోషదాయకమని అన్నారు. నేషన్స్‌లో ఆసిప్ తన సత్తా చాటి జట్టు విజయ పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లే కృష్ణ కుమార్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ నందిమల్ల తిరుపతి, ఎండి అప్సర్ తదితరులు అభినందనలు తెలిపారు.



## సీసీ రోడ్లను నాణ్యతవంతంగా వేయాలి:మున్సిపల్ ఛైర్మెన్

**కొత్తకోట,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో సీసీ రోడ్ల నాణ్యతవంతగా వేయాలని మున్సిపల్ ఛైర్మెన్ సుకేషిణి విశ్వేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని 13వ వార్డులో గురువారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని 15వ వార్డులో నూతన అభివృద్ధి పనులు సీసీ రోడ్ల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆమె సంబందిత కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు నగరాల శ్రీనివాస్ రెడ్డి, పెండెం శంకర్ యాదవ్, నాయకులు మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, వినోద్ సాగర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ బలోపేతం కృషి చేద్దాం..

**ఖిల్లాఘణపురం,డిసెంబర్22 ప్రభాతవార్త:**బీజేపీపార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.రాజవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతంకు ప్రతి కార్యకర్త శక్తివంచనా లేకుండా కృషి చేయాలన్నారు.బీజేపీ శక్తి కేంద్రం ఇన్చార్జీలు 12 మందిని బూత్ కమిటీల సాంథయిలో నియమించామన్నారు.బూత్‌కమిటీల పనితీరును పర్యవేక్షించి శక్తి కేంద్రాలకు సహాయ ఇంచార్జీలను 12 మందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పట్ల వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీకి భంగపాటు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు ముదిరాజ్, శివశంకర్, ఆశన్న, రవీంద్ర చారి, సత్యనారాయణ, చక్రవర్తి, బీజేవైఎం నాయకులు గోపాల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**కల్వకుర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు శాయశక్తుల కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరైన రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు గురువారం సర్పంచ్ ఎముక జంగయ్యభూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నట్లు సర్పంచ్ ఎముక జంగయ్య పేర్కొన్నారు. వడ్ల పరంధాములు ఇంటి నుంచి సాలే కిష్టయ్య ఇల్లు ప్రక్క నుంచి దర్గా వరకు రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.ఎంపీటీసీ శోభశేఖర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాండుగౌడ్, సెక్రటరి ఈ.ఇందిరా,మాజీసర్పంచ్ వి.ప్రహ్లాద్‌రెడ్డి, సభ్యులు కే.నాగమణి,వి.అరుణమ్మ, కోఆప్షన్ సభ్యులు బాల్‌జంగయ్య, సుజాత, వెంకట్‌గౌడ్, పూజారి మురలయ్య, పాండు రంగారెడ్డి, టీఆర్ఎస్ యూత్ నాయకులు ముత్యాల రమేష్, కృష్ణయ్యగౌడ్, ఏ.రవి, ఏ.యాదయ్య ఉన్నారు.



## ఘనంగా పీవీ వర్ధంతి వేడుకలు

**కల్వకుర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**దళితుల ఐక్యత కోసం తన చివరి శ్వాస వరకు పోరాటం చేసిన యోధులు పీవీ అని కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగొండ నరేందర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ మాలమహానాడు కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగొండ నరేందర్ ఆధ్వర్యంలో మాల మహనాడు వ్యవస్థాపకులు పీవీ 17వ వర్ధంతి వేడుకలను ఎస్సీ కమిటీ హాల్ లో నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు,డివిజన్‌కార్యదర్శి బాలరాజు, నాయకులు ఝాన్సీ, నవ్య,మంగ,నాగరాజు,ప్రశాంత్,గోరటి అజయ్,బాలకృష్ణ,రమేష్, గణేష్ తదితరులు ఉన్నారు.



## దేవరకద్రలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలోని 4వ వార్డులోని చెన్నకేశవస్వామి గుడి సమీపంలో గురువారం సిసిరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు మున్నూరువాణి అధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం సిసి రోడ్డుపనులను ప్రారంభించారు. వార్డు సభ్యురాలు మున్నూరువాణితో పాటు ఈ కార్యక్రమానికి మున్నూరుబాల్‌రాజ్,వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి వేడుకలు

**కల్వకుర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**ప్రపంచ గణిత మేధావి, గణిత శాస్త్ర మాంత్రికుడు, సహజ గణిత శా స్త్ర పండితులు శ్రీనివాస రామాను జన్ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రామానుజన్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ఫూర్తిగా తీసుకొని గణితంలో పట్టు సాధించాలని, ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావుల్లో ఒకరైన దేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ చిన్న వయస్సులోనే గణితంపై ప్రతిభ కనబరిచే వారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సదానందంగౌడ్, రమకాంత్, రాముడు, నయీం, మల్లేష్, పరుశరాం, శ్రీనివాస్, భీమేశ్వర్, బాలరాజు, గిరిబాబు, సంతోష్ తదితరులు ఉన్నారు.



# అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం..

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- కౌకుంట్లలో క్రైస్తవసోదరులకు దుస్తుల పంపిణీ
- మృతుల కుటుంబసభ్యులకు పరామర్శ

**దేవరకద్ర డిసెంబరు 22 ప్రభాతవార్త:** అన్నివర్గాల అభ్యున్నతికి టీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం క్రైస్తవసోదరులకు దుస్తుల పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం తమవంతు పూర్తి సహాయసహకారాలు అందిస్తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవసోదరులకు ఎమ్మెల్యే ఆల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ



దేవరకద్ర మండలం కౌకుంట్లలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాంత్,వైస్ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, టీఆర్ఎస్‌మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసిహ్మారెడ్డి,మాజీ పార్టీ అధ్యక్షుడు కెంగూరి కుర్వ శ్రీకాంత్‌యాదవ్,ఉమ్మడి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సకిలాల శివరాజ్, యంపీటీసీ కిష్టన్న,నాయకులు తుమ్మలశేఖర్‌రెడ్డి,కొండశ్రీనివాస్‌రెడ్డి,శ్రీకాంత్,కిషన్ రావు, నరేందర్‌రెడ్డి,కొండారెడ్డి,ఉపసర్పంచ్ నరసింహ్ములు పాల్గొన్నారు.

**మృతుల కుటు ంబాలకు ఎమ్మెల్యే ఆల పరామర్శ..**

దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఇటీవల మృతిచెందిన ఉపాధ్యాయుడు నాగేందర్,యువకుడు అరవింద్ కుటంబసభ్యులను గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నాగేందర్ సంస్మరణ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆలను పట్టుకొని మృతిచెందిన ఉపాధ్యాయుడు నాగేందర్ తల్లి రుక్నమ్మ రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసిహ్మారెడ్డి,మాజీ పార్టీ అధ్యక్షుడు కెంగూరి కుర్వ శ్రీకాంత్‌యాదవ్,ఉమ్మడి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సకిలాల శివరాజ్,యంపీటీసీ కిష్టన్న,నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి,శ్రీకాంత్,కిషన్‌రావు, నరేందర్‌రెడ్డి,కొండారెడ్డి, ఉపసర్పంచ్ నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

# వలసల జిల్లా పచ్చబడ్డది.. !

**మొదటి పేజీ తరువాయి భాగం...**

వినియోగించుకునేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి అన్నారు. శంకుస్థాపన చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్యాథ్‌ల్యాబ్, క్యాన్సర్ వైద్యానికి కూడా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం మూడంటే మూడు వైద్య కళాశాలలు ఉండగా, గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సొంత నిధులతో 12 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జిలాల్లలో ఏ పేదవాడు వైద్యమందక చనిపోకూడదన్నదే తమ అభిమతమని, అందుకే జిల్లాలో అన్ని రకాల వైద్య సేవలను కల్పిస్తున్నామని, జిల్లాను మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని అన్నారు. మహబూబ్‌నగర్‌కు వైద్యం కోసం వస్తే ఖచ్చితంగా బతుకుతాం అనే భరోసాను కల్పిస్తామని, ప్రతినెల జిల్లాలో ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంతో ముందుకెళ్తున్నామని,గతంలో ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి కష్టాలు ఎదుర్కొన్న జిల్లా అందరి సహకారంతో ఒకస్థాయికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద ఎకోపార్కు, శిల్పారామం, బైపాస్‌రోడ్డు, ట్యాంక్‌బండ్, ఐటి టవర్, ఫుడ్‌పార్కు, చించోలి భూత్పూర్ రహదారి, ఇలా ఎన్నింటినో తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రిలో 13 కోట్లతో ఎంఆర్ఐ, క్యాథ్‌ల్యాబ్ మంజూరు చేసిందని, కరోనా సమయంలో హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ వచ్చి వైద్యం చికిత్స పొందిన విషయాన్ని మర్చిపోవద్దని, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని, అన్ని సౌకర్యాలను కల్పించడమే కాకుండా ఇబ్బందికి లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఒకేసారి 8 జిల్లాలలో వైద్య కళాశాలలు ప్రారంభించిన ఘనత దేశంలో ఏ రాష్ట్రానికి లేదని తెలంగాణకు మాత్రమే అది దక్కిందని అన్నారు. రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో అందరు గమనించాలని ఆయన కోరారు. జడ్చర్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి, దేవరద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు నిజాంపాషా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్, గిరిజన కార్పోరేషన్ ఛైర్మన్ వాల్యానాయక్, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, స్పోర్ట్స్ అథారిటి మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మెడికల్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లావైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి అధికారి డా. శశికాంత్, మెడికల్ కళాశాల డైరెక్టర్ డా. రమేష్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మర్లులో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు.

# డ్యామిట్ కథ అడ్డం తిరిగింది...!

**మొదటి పేజీ తరువాయి భాగం...**

జెడ్పీ ఛైర్‌పర్సన్ పీఠం ఊర్కొండ మండల జెడ్పీటీసీ శాంతకుమారికి వరించడంతో నెల రోజులుగా జరుగుతున్న ఉత్కంఠకు తెరపడింది.

**అధిష్టానం ముందే చెప్పాల్సింది...**

నాగర్‌కర్నూల్ జెడ్పీ ఛైర్మన్ పదవి విషయంలో అధిష్టానం ముందే సమాచారం ఇచ్చి ఉంటే ఛైర్మన్ పదవికి పోటీ వెళ్లే వాళ్లము కాదని ఎంపీ రాములు, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌లు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండేవాళ్లమని, అధిష్టానం మమ్మల్ని పిలిపించి ఎమ్మెల్యేల ముందు జెడ్పీటీసీల ముందు అవమానపరిచినట్లు అయ్యిందని తమ సన్నిహితుల వద్ద ఎంపీ రాములు, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్‌లు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. గతంలో కూడా జెడ్పీచైర్ పర్సన్ పీఠం పోతుగంటి భరత్‌ప్రసాద్‌కేనని అధిష్టానం ప్రకటించి చివరి నిముషంలో భరత ప్రసాద్ పేరు తప్పించిందని అనాటి పరిణామాల వల్ల మనస్థాపం చెంది ఉన్నామని, మళ్లీ మరోసారి అధిష్టానం తమ పట్ల ఈ వైఖరిని అవలంభించడం మింగుడు పడటం లేదని వారు వాపోయినట్లు సమాచారం. ఏదీ ఏమైనా పార్టీ ఆదేశాలను, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో నిబద్ధతగల కార్యకర్తలుగా పనిచేస్తామని వారు పేర్కొన్నట్లు సమాచారం.

**పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే గువ్వల**

నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్ రాకుండా ఆది నుంచి అడ్డుకున్న అచ్చంపేట ఎమ్మె ల్యే గువ్వల బాలరాజు మరోసారి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. బుధవారం ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్ భరత్‌ప్రసాద్ ఛైర్ పర్సన్‌గా నియమించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడి వరకు అంత బాగానే ఉంది కానీ ఉదయం జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నిక విషయం వరకు వచ్చేసరికి భరత్ పేరు మారి శాంతకుమారి పేరు రావడం, ఆమె ఛైర్మన్ కావడం వెనుక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చక్రం తిప్పరాని చర్చించుకుంటున్నారు.

**శాంతకుమారి ఎన్నిక పట్ల పెదవి విరుస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీలు**

నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని ఊర్కొండ మండల జెడ్పీటీసీ శాంతకుమారిని ఎంపిక చేయడం పట్ల సొంత పార్టీ ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీలు పెదవి విరుస్తున్నారు. ఊర్కొండ మండలం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందినప్పటికి నియోజకవర్గ మాత్రం పాలమూరు జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాలు ఉన్నాయి అందులో 19 నాగర్‌కర్నూల్ జిల్లాకు పరిధిలోకి రాగా ఒక్క మండలం మాత్రం జడ్చర్లనియోజకవర్గ పరిధిలోకి వస్తుంది.అయినప్పటికి 19 మండలాలకు కాదని పక్క నియోజకవర్గమైన జడ్చర్ల నియోజకవర్గంలోని ఊర్కొండ మండలానికి జెడ్పీచైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల నాగర్నూల్ జిల్లా ఎమ్మెల్యేలపైన ప్రత్యేకించి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వలబాలరాజు,స్థానిక జిల్లా ఎమ్మెల్యేల పైన జిల్లా ప్రజలు, సొంత పార్టీకార్యకర్తలు నాయకులు విమర్శలు చేస్తున్నారు.ఏదీ ఏమైనప్పటికి ఇది రాజకీయంగా సరైన చర్య కాదని, రాజకీయ విశ్లేషకులు బీఆర్ఎస్ అధిష్టానం తీరుపైన, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తీరుపైన బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

## ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌లా గణితంలో పట్టు సాధించాలి :డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**నిత్య జీవితంలో, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే గణిత పరిజ్ఞానం అత్యంత అవసరమని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని ఎండబెట్ల ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత కృత్యమేళాను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లిష్టమైన గణిత సమస్యలను సులభంగా అర్థం చేసుకునేందుకు సహాయపడే వంద గణిత కృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను డీఈఓ తిలకించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని గణితంలో పట్టు సాధించాలని, ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావుల్లో ఒకరైన దేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ చిన్న వయస్సులోనే గణితంపై ప్రతిభ కనబరిచే వారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకాలని పిలుపునిచ్చారు.



గణిత కృత్యమేళాను తిలకిస్తున్న డీఈఓ గోవిందరాజులు

గణిత విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దిన గణిత ఉపాధ్యాయురాలు శిరిషను డీఈఓ అభినందించారు. కార్యక్రమంలో స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్‌శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీ.పుష్పలత, ఉపాధ్యాయులు శిరిష, బాబురావు తదితరులు ఉన్నారు.

## సరిహద్దు జిల్లాల కో ఆర్డినేషన్ సమావేశం:డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు

**మహబూబ్‌నగర్‌బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 22 ప్రభాత వార్త:** కర్ణాటక రాష్ట్రం యాద్గిరి జిల్లాలో ఎస్పీ డా. శ్రీ వేదమూర్తి ఆధ్వర్యంలో సరిహద్దు జిల్లాల పోలీసు అధికారులు రాయచూర్, గుల్బర్గా, నారాయణపేట జిల్లా పోలీసులతో సరిహద్దు జిల్లాల క్రైమ్‌కు సంబంధించి కో ఆర్డినేషన్ సమావేశంలో యాద్గిరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు జిల్లా బార్డర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లాల పరిసరాలలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి, ఇంటర్ స్టేట్ గ్యాంగ్స్ దొంగతనాల గురించి, అక్రమంగా గుట్కా రవాణా, పిడిఎస్ రైస్, ఇసుక మాఫియా, చైన్ స్నాచింగ గ్యాంగ్స్, కృష్ణానది వరదలకు సంబంధించి, వాహనాల రాకపోకలు, పకడ్బందీ చెక్‌పోస్టు ఏర్పాటుపై జిల్లా పోలీసు అధికారులు చర్చించారు. సరిహద్దు జిల్లాలో ఎక్కడైనా చోరీలు జరిగితే కేసులకు సంబంధించి పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇంటర్ స్టేట్ బోర్డర్ పోలీసు అధికారులు సంయుక్తంగా వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి గుర్తు తెలియని మృతదేహాలు, ఇతర సమాచారం ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న వాట్సాప్‌లో సమాచారం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, నారాయణపేట సిఐ శ్రీకాంత్‌రెడ్డి, దామరగిద్ద ఎస్సై శ్రీనివాసరావు, కృష్ణ ఎస్సై విజయభాస్కర్, జిల్లా నుండి పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి 300 కోట్లతో 1000 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి హరీష్‌రావును, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములును సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్, సభ్యులు నరహరి, భారత్‌చారి, రవింద్రచారిలు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు.



## నిత్యావసర వస్తువులు పారదర్శకంగా సరఫరా చేయాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి అంతరాయం కలగకూడదని, అన్యాయాలకు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, పేద ప్రజల కోసం ప్రభుత్వ బియ్యాన్ని పంపిణీ చేస్తుందని, తద్వారా ప్రజల కడుపు నిండుతుందని, వారి పొట్టకొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో కూడా కొందరు అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి శివప్రసాద్, డీలర్లు తదితరులు ఉన్నారు.

## కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఈ సందర్భంగా న్యాక్ బృందం సభ్యులు విద్యార్థులతో సమావేశమయ్యారు.అనంతరం కళాశాలలో అన్ని రకాల సదుపాయాలను పరిశీలించారు. ఆయా డిపార్ట్‌మెంట్ల వారిగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ రాజేందర్‌సింగ్ మాట్లాడుతూ ఉన్నత విద్య మండలి ఉన్నత విద్య కోసం అనేక కొత్త కొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబి, భోదనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం...

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ఎక్కడ ఏం జరిగిన కూడా పోలీసులకు సమాచారమిస్తే సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.పోలీసులంటే ప్రజలకు భయం, ఆందోళన తొలగించి ప్రజలతో కలిసి పోలీస్ సేవలను కొనసాగిస్తూ మారుమూల ప్రాంతాల్లో జరిగే అక్రమాలను రూపుమాపేందుకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## వనపర్తి జిల్లాలో బీజేపీ పార్టీని పటిష్టం చేయాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు..

రాజశేఖర్ గౌడ్, బీజేపీ నాయకులు అరవింద్, మహేష్, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము ఈ సందర్భగా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో బీజేపీ పార్టీని పటిష్టం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సమయం ఆసన్నమైందని ఇదే సమయంలో కార్యకర్తలు గట్టిగా పార్టీ కోసం కృసి చేయాలని ప్రజల వెంబడి ఉండి పోరాటం చేయాలని కార్యకర్తలను కోరారు. కొల్లాపూర్ నియోజకవర్గ మండల కేంద్రంలో జరిగిన బీజేపీ సభకు వెళ్తున్న సందర్భంగా వనపర్తి బీజేపీ కార్యాలయానికి రావడం జరిగిందని ఆయన అన్నారు.

## రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే పెంచాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

ఇవ్వాలని కోరారు. డీలర్ మరణిస్తే దహన సంస్కారాలకు తక్షణ సహాయం కింద రూ.25వేలు ఇవ్వడంతో పాటు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా మంజూరు చేయాలని వనపర్తి జిల్లాలో కరోనా సమయంలో 8మంది డీలర్లు మరణించారని వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో వనపర్తి రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బచ్చు రాము, సీనియర్ డీలర్ జిల్లా డీలర్ల సంఘం నాయకులు అమ్మపల్లి అర్జునయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు ఉన్నారు.

## పీయూలో మ్యాథమెటిక్స్ డే..



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, డిసెంబర్22ప్రభాతవార్త:** రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాలమూరు యూనివర్సిటీలో గణిత విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కిశోర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన కృషిని వివరించారు.కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణయ్య,అధ్యాపకులు నాగరాజు, సురేష్, మధు, రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు.అదేవిధంగా రాజాపూర్ మండలం చిన్నరేవల్లిలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులు 1729 ఆకారంలో కూర్చోబెట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**గండీడ్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఎంపియుపిఎస్ రుసుంపల్లిలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎం చంద్రకాంత్,ఉపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్, ఆర్యభట్టు, భాస్కరాచార్యులు,బ్రహ్మగుప్తుడు, శకుంతలా దేవిల జీవిత చరిత్ర, వారు గణితానికి చేసిన సేవల గురించి ఉపన్యాస పోటీల్లో గణిత క్విజ్, గణిత మోడల్ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ గణితం వల్ల విద్యార్థుల తార్కిక, అన్వేషణ, అవగాహన, నూతన ఆలోచనలు పెంపొందుతాయని తెలిపారు. 2012 భారతీయ స్టాంపులు శ్రీనివాస రామానుజన్ ఉన్నారు. భారత ప్రభుత్వం డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస్ రామానుజన్ 26 డిసెంబర్ 2011న మద్రాస్ విశ్వవిద్యాలయంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ దీనిని ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా 2012 నుండి జాతీయ గణిత సంవత్సరంగా జరుపుకుంటామని ప్రధానిమన్మోహన్‌సింగ్ ప్రకటించారు. అప్పటినుండి భారత దేశం జాతీయ గణిత దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న దేశ వ్యాప్తంగా పాఠశాలలు, విశ్వవిద్యాలయంలో అనేక విద్యా కార్యక్రమాలు జరుపుకుంటారు. 2017 ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, కుప్పాలో రామానుజన్ మఠం పార్కును ప్రారంభించడం ద్వారా ఈ రోజు దేశ ప్రాముఖ్యతను పెంచారు. దేశ వ్యాప్తంగా అన్నిపాఠశాలల్లో, విశ్వవిద్యాలయాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుశ్రీకాంత్, అసద్, లాలయ్య, నర్సింహారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సోళీపూర్ గ్రామం ప్రభుత్వఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామనుజ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో గణిత ట్యాలెంట్ టెస్ట్‌ను నిర్వహించినట్లు ఎంఈఓ ఉషారాణి తెలిపారు. మండల పరిధిలోని 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ట్యాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారని అన్నారు. ప్రతి తరగతిలో ప్రతిభ చాటిన 2 విద్యార్థులకు బహుమతులు,విద్యార్థికి క్యాష్ రివార్డ్ అందజేసినట్లు తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గణిత ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా ఉప విద్యధికారి విశ్వనాథం, సోళీపూర్ జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు అజీమ్ పాషా, క్లాస్‌మేట్ క్లబ్ కార్యదర్శి నవీన్, కోశాధికారి రాఘవేందర్, సీఆర్పీలు రాములు, వెంకటేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల,డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పదో బెటాలియన్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి (నేషనల్ మ్యాథమెటిక్స్ డే) సందర్భంగా మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని కమాండెంట్ బి. రాం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం వలన విద్యార్థులు ఆధునిక గణితశాస్త్రం, సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు దృష్టి సాధించడానికి, సైన్స్ మన చుట్టు ఉన్నదనే భావనను పిల్లలకు కలిగించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం ప్రఖ్యాత గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణితంలోని వివిధ ప్రత్యేకతలను గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత విశేషాలను వివరిస్తూ నిర్వహించిన ప్రదర్శనలుఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులుసంధ్యారెడ్డి,వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** బిజినేపల్లి మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో, పాలెంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణితవేత్త శ్రీనివాస రామానుజన్ విగ్రహానికి ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్, ఉపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.గణిత అధ్యాపకులు వెంకట్‌రెడ్డి ప్రారంభోపన్యాసం చేయగా,కవిత రామానుజన్ గొప్పదనాన్ని కొనియాడారు.కార్యక్రమంలో కారుకొండ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,ఉపాధ్యాయులు వీరేష్,చైతన్య, భాగ్యలక్ష్మి, లావణ్య, భారతి,జగదీశ్వరి, ఉపాధ్యాయులుజహంగీర్, వెంకటస్వామి, లక్ష్మినారాయణ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ పాఠశాలలో శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించారు. దీంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి హసీనా, రెండవ బహుమతి శ్రీనిత్య లకు ప్రదానోపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే గణితం విద్యార్థులకు మేధస్సును పెంచుతుంది నేడు మానవ సమస్యల పరిష్కారానికి గణిత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాపం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, ప్రవాంతి, లలితా, దుర్గా, వరలక్ష్మీ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం శ్రీనివాస రమానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం కౌకుంట్ల పొలైట్‌మాడల్ ప్రవేటు పాఠశాలలో శ్రీనివాస రమానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత జాతరలో విద్యార్థులచేత 72 గణిత నమూనాలను తయారుచేసి విద్యార్థులు వాటి గురించి వివరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,సర్పంచ్ స్వప్న కిషన్‌రావు,తహశీల్దార్ శివరాజ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌హఖ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి,ఉపసర్పంచ్ నరసింహ్ములు,నాయకులు కిషన్‌రావు,తుమ్మల శేఖంరెడ్డి,శివకుమార్,కావలిశేఖర్,పొలైట్ మాడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌గౌడ్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**తపోవన్ పాఠశాలలో:** దేవరకద్ర మండలం దోకూర్ తపోవన్ పాఠశాలతో గురువారం శ్రీనివాస రమానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణిత క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు భహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అపన్నహస్తం అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్



**వెల్దండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నిరుపేదలకు నేన్నానని అపన్నహస్తం అందిస్తూ పలువురు బాధితులకు అండగా నిలుస్తున్నారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న దుబ్బ జంగమ్మకు రూ.5వేల చొప్పున సర్పంచ్ కొంగళ్ల జయమ్మ పర్వతాలు, నాయకులు వెంకట్‌రావులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ అందించారు.అనంతరం ఆంజనేయస్వామి దేవాలయం, పాఠశాల, బస్టాండ్ ఆవరణలో బెంచీలనుఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాధకిషన్, జర్నలిస్టు మల్లేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, ప్రహ్లాద్, శ్రీరామ్, వంశీ, ఫౌండేషన్ సభ్యులు సత్యం,రమేష్‌యాదవ్, కొండల్, చంద్రశేఖర్, జగన్, రమేష్‌గౌడ్, రాహుల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

కేసీఆర్ తెలంగాణ దాటితే..

# కేంద్రంలో బీజేపీ పునాదులు కూలడం ఖాయం

**దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు నినాదం పై చర్చ మొదలైంది: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



మంత్రిని సన్మానిస్తున్న కర్ణాటక లోక్‌జనశక్తి పార్టీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కేసీఆర్ తెలంగాణ దాటితే కేంద్రంలోని బీజేపీ పునాదులు కూలడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కర్ణాటక లోక్‌జనశక్తి నాయకులు రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎల్‌జేపీ కర్ణాటక యువజన అధ్యక్షులు నారాయణ కర్లి, మంత్రి నిరంజన్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ లోకి చేరేందుకు పెద్దఎత్తున నేతలు ముందుకు వస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన రైతు నినాదంపై దేశంలో చర్చ భారీగా మొదలైందని రైతు రాజ్యమే బీఆర్ఎస్ లక్ష్యమని దేశంలో రైతులందరిని ఏకం చేస్తామని ఆయన తెలిపారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు మఖలో పుట్టి పుబ్బలో పోతుందని ఎద్దేవ చేవారని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించి అభివృద్ధి చేశామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా బీజేపీ ప్రభుత్వం మోకాళ్ల అడ్డుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన తెలంగాణ అభివృద్ధి ని ఆపడం బీజేపీ తరం కాదని అన్నారు. త్వరలోనే రాయిచూర్ వేదికగా పెద్దఎత్తున బీఆర్ఎస్ లో చేరికలు మొదలవుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారయణ కులకర్ణి,న్యాయవాది శేఖర్‌గౌడ్,గణేష్ యాదవ్,వీరేశ్‌రెడ్డి, గణేష్, తదితరులు ఉన్నారు.

# గణిత రాష్ట్రస్థాయి సెమినార్‌కు శోభారాణి ఎంపిక



గణిత ఉపాధ్యాయురాలు శోభారాణిని సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్(ఫైల్)

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామనుజ జయంతి సందర్భంగా గణిత బోధన వివిధ పద్ధతులపై ఎస్‌సీఈఆర్‌టీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని గణిత అభిమానులతో నిర్వహించే రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి శోభారాణి తరగతి గదిలో గణిత బోధన అనే అంశంపై ఎంపికైనట్లు తెలిపారు. గణిత దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్‌సీఈఆర్‌టీ హైదరాబాద్ వారి సెమినార్ కు వనపర్తి జిల్లా నుండి ఉపాధ్యాయురాలు శోభారాణి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు శోభారాణి 10 సంవత్సరాలుగా విద్యా సేవలు అందించి చాలా మంది విద్యార్థులను గణితశాస్త్రంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారు. గణితంతో ఉన్న మక్కువతో ప్రతి నిత్యంగణితశాస్త్రంలో కొత్త పద్ధతులను నేర్చుకొని విద్యార్థులకు తర్ఫీదు ఇస్తూ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధి కి సహాయకారిగా నిలుస్తున్నారు., సమాజసేవలో భాగంగా ముగ్గురు నిరుపేద విద్యార్థులను 6ఏళ్ల క్రితం దత్తత తీసుకొని చదివిస్తూ చాలా మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.సమాజ అభివృద్ధికి సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. గణితం సబ్జెక్టులో చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు వారు గణిత యశస్వి అనే బిరుదుతో సత్కరించి బంగారు పథకం అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి అవార్డులు, రివార్డులు అందుకుంటు గణిత సేవలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. గణితం విషయంలో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయురాలు శోభారాణిని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానాలు, సత్కారాలు పొందుతూ పలువురికి ఆదర్శప్రాయులుగా ఉపాధ్యాయురాలు శోభరాణి నిలుస్తున్నారు.

**టీచర్ శోభారాణి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం: డీఈఓ రవీందర్...**వనపర్తి జిల్లా జల్లాఘణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న శోభరాణి రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కు ఎంపిక కావడం అభినందనీయమని డీఈఓ రవీందర్ తెలిపారు. ఆమె చేస్తున్న సేవలు గ్రేట్ అచీవ్‌మెంట్ గా అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో గణితం సబ్జెక్టులో కార్యక్రమాలు నిర్వహించి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గణితశాస్త్రంలో మరిన్ని సేవలు అందించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ



ప్రశంసా పత్రాలు అందుకున్న వారితో ఎస్పీ

**గద్వాల టౌన్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ శాఖలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో సిబ్బంది, పోలీస్ అధికారుల పనితీరును మెరుగు పరిచేందుకు అమలవుతున్న 13 వర్టికల్ విభాగాలలో నవంబర్ నెలలో ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ జె. రంజన్ రతన కుమార్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధ్యతతో పనిచేసే సిబ్బందికి, అధికారులకు పోలీస్ శాఖలో తగిన గుర్తింపు ఉంటుందని,వారు మరింత ఉత్సాహంతో పని చేసేందుకు రివార్డులు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఎస్‌హెచ్‌ఓ విభాగంలో ఎస్సై ఆర్. శేఖర్ మల్దకల్, గోకారి ఇటిక్యాల,ట్రాఫిక్ విభాగంలో ఎస్సై బాల రాజు ఉండవల్లి,ఎస్సై గోకారి,ఇటిక్యాల ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఆనంద్, ఎస్సై గద్వాల రూరల్, ఎస్సై శేఖర్‌రెడ్డి ధరూర్, సెక్షన్ ఇంఛార్జి విభాగంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, తిమ్మప్ప, బ్లూకోల్ట్స్ విభాగంలో కానిస్టేబుళ్లు ఇస్మాయిల్, రమేష్,సమ్మన్స్ అండ్ కోర్టు డ్యూటీ విభాగంలో కానిస్టేబుల్స్ రాఘవేంద్ర, రామచంద్రుడు, రవి,పెట్రోకార్స్ విభాగంలో రమేష్,గద్వాల టౌన్, ఖాదర్‌పాషా, స్టేషన్ రైటర్స్ విభాగంలో రమేష్, గట్టు,చంద్రశేఖర్ టెక్ టీం విభాగంలో రామకృష్ణ, పాలక్షిరెడ్డి, రమేష్ బాబు,రవికుమార్, రిసెప్షన్‌విభాగంలో సత్యసావిత్రి, గోవిందు, వారెంట్స్ విభాగంలో గజేంద్ర తప్పన్నలు,హెచ్ఆర్ఎంఎస్ విభాగంలో ఎండి హనీఫ్ సీనియర్ అసిస్టెంట్,రవిశంకర్ జూనియర్ అసిస్టెంట్‌లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.కార్యక్రమంలో డీఎస్పీఎన్‌సిహెచ్ రంగస్వామి, కార్యాలయ ఏఓ సతీష్‌కుమార్,డిసిఆర్బి ఇన్స్‌పెక్టర్‌శ్రీనివాస్, గద్వాల్ సిఐ చంద్రశేఖర్, అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఐటిసెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రయాణించడం నేరం



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

**గద్వాల టౌన్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో నంబర్ ప్లేటు లేని వాహనాలపై ప్రయాణించడం నేరమని, అలాంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి ఆదేశాల మేరకు గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని గాంధీచౌక్ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కాగితాలు ఉన్న వాహనాలను తిరిగి ఇచ్చేశారు. ఈ సందర్భంగా గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్‌లేని వాహనాలను వాడొద్దని, వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ చేయించుకుని నంబర్ ప్లేట్ పొందాలని సూచించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, లేకుంటే ప్రాణాలకే నష్టం జరగొచ్చని హెచ్చరించారు. ఫైన్‌లు విధించడం తమ పనికాదని, వాహనదారులకు అవగాహన కల్పించడానికే ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ధృవపత్రాలు, తమ వద్దే ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై విజయభాస్కర్ కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు చైతన్య, శివకుమార్, సుధాకర్, గోపాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రాన్ని తొలగించాలని కమిషనర్‌కు వినతి

**అమరచింత,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాల గోడలపై ఉన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రాన్ని తొలగించాలని కమిషనర్ కు ఎస్ఎఫ్ఐ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ మాట్లాడుతూ అమరచింత మున్సిపల్ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం వెనక ఉన్న ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల గోడలపై మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని గోడలపై తొలగించాలని ప్రభుత్వ పాఠశాల గోడలపై అధికార పార్టీకి చెందిన టీఆర్ఎస్ నాయకులు గులాబీ కలర్ గోడలకు వేసి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఫోటో వేయడం సరికాదని తక్షణమే అధికారులు స్పందించి రాజకీయనాయకుల ఫోటోలను తొలగించాలని ఆయన అధికారులను కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అవినాష్, చందు, సాయి, అరుణ్, పాల్గొన్నారు.



## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**పదర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వంకేశ్వరం, చిట్లంకుంట గ్రామాలలో గర్భిణీ స్త్రీలకు 20 మంది స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ డా. గౌతమ్ మాటాడుతూ మాతా, శిశు మరణాలను తగ్గించడం కోసం గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను మంజూరు చేసిందని వారు తెలిపారు. న్యూట్రిషన్‌తో పాటు ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు తదితర పౌష్టికాహారం తీసుకున్నట్లయితే మాతా, శిశువులు ఆరోగ్యంగా ఉంటారనిడా.గౌతమ్ గర్భిణీ స్త్రీలకుఅవగాహన కల్పించారు. ప్రభుత్వ దవాఖానా 24 గంటలు అందుబాటులో వైద్య సిబ్బంది ఉంటారని ఎవరికైనా ఏ ఇబ్బంది కలిగినా డాక్టర్‌ను సంప్రదించి వైద్యం తీసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డా.గౌతం, వైద్యసిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతి



**గద్వాల టౌన్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ భూమిలో వెంచర్లు అమ్ముడుపోలేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రవేశపెట్టిమూడు సంవత్సరాలు దాదాపుగా కావడం జరుగుతుందని వాటిని వెంటనే రద్దు చేయాలని పాత పద్ధతి లోని రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మమ్మల్నిఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో జోగులాంబ గద్వాలజిల్లా రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాలో కరోనా మహమ్మారి టెన్షన్

**గద్వాల టౌన్,డిసెంబరు22 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో అంటు వ్యాధులు విజృంభిస్తున్నాయి.జలుబు,దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. కరోనా మళ్లీ విస్తరిస్తోందన్న వార్తలు విస్తృతమైన నేపథ్యంలో కోవిడ్ లక్షణాలు కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే దేశంలోని కరోనా కొత్త వేరియంట్ ప్రవేశించిందని,గుజరాత్, ఒడిషా రెండు చొప్పున కేసులు నమోదు అయ్యాయని వార్తలు వచ్చాయి. అంతే కాక ఈ కొత్త వేరియంట్ మరింత ప్రమాదకరమని,ఏ మాత్రంనిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ప్రమాదంఉంటుందని నిపుణులు హెచ్చరించడంతో జనాలు టెన్షన్ పడుతున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే అప్రమత్తమైన గద్వాల వైద్య సిబ్బంది అంటువ్యాధులతో వస్తోన్న ప్రజలకు చికిత్స అందిస్తున్నారు. అనుమానం ఉన్న రోగులకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**గద్వాల టౌన్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 200ల మంది విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవం 20వ శతాబ్దంలో ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, గ్రామ కమిటి నాయకులు శాంతన్న చేతుల మీదుగా నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ మాట్లాడుతూ గణిత దినోత్సవం సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. భవిష్యత్తులో విద్యార్థులకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందని వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, నడిగడ్డ హక్కుల పోరాట సమితిజిల్లా నాయకులుపరశురాం, ధరూర్ మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాము, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, గజేంద్ర, రాజు, ఇసాక్, తిమ్మప్ప, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు విక్రయాలు జరపాలి



**ధరూర్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో ధరూర్, కెటిదొడ్డి మండలాలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎడిఎ సంగీతలక్ష్మి హాజర్యారు. ఎరువులు,విత్తనాలు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశంలో డీలర్లు అందరు ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు విక్రయించరాదన్నారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు క్రమం తప్పకుండా అప్డేట్ చేయాలన్నారు. లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలని, లేకుంటే 15 రోజుల ముందే రెన్యువల్ చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ధరూర్ మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత, కెటిదొడ్డి మండల వ్యవసాయ అధికారిణి మహాలక్ష్మి, డీలర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**కెటిదొడ్డి,డిసెంబరు22 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని తూర్పుతండా గ్రామానికి చెందిన లబ్దిదారుడు మోహన్ తండ్రి భాషా నాయక్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద రూ. 40 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిమ్మప్ప పాల్గొన్నారు.

## ప్రశాంత్‌రెడ్డికి ఘన సన్మానం



**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం పాతపల్లె హన్మప్ప ఉత్సవాలలో పాల్గొన్న దేవంకద్రకు చెందిన టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డికి ఉత్సవ నిర్వహకులు ఘనంగా సన్మానించారు. దేవరకద్రలో ప్రతి ఏడాది స్వామి వారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలను సాంప్రదాయరీతిలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన కొండప్రశాంత్‌రెడ్డికి సన్మా నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేపీఆర్‌యూత్ అధ్యక్షుడు రాజు, వాకిటి అంజనేయులు,మనిదీప్,వీరారెడ్డిలతో పాటుఉత్సవనిర్వ హకులు, స్థానిక కురుమయాదవలు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనఖీ చేసిన సర్పంచ్



సర్వేక్షన్ సర్వే పారిశుద్ధ్యం అవగాహన కార్యక్రమంలో సర్పంచ్

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ స్వప్నకిషన్‌రావు తనఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సమస్యలను ఆమె అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కిషన్‌రావు,ఉపసర్పంచ్ నరసింహ్ములు,వార్డు సభ్యుడు బాలన్న,రవీందర్‌రెడ్డి,నరేష్,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌లతో పాటు అంగన్‌వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో సర్వేక్షన్ సర్వే పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమంలో కూడ సర్పంచ్ స్వప్నకిషన్‌రావు పాల్గొన్నారు.

## వైభవంగా పాతపల్లె హన్మప్ప ఉత్సవాలు

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం పాతపల్లె హన్మప్ప ఉత్సవాలు అత్యతం ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది స్వామి వారిఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి భక్తి శ్రద్ధలతో వివిధ పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులు ఈ ఉత్సవాలలో అధికసంఖ్యలో పాల్గొని అభిషేకాలు, అర్చనలు నిర్వమించారు. ఈ సందర్భంగా స్వామి వారి సమాధిని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులతో పాటు స్థానిక కురుమయాదవలు,భక్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అగస్త్య విద్యాలయాన్ని సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్



**రాజాపూర్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** అగస్త్య విద్యాలయ రాజాపూర్ పాఠశాలను ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేంద్రసింగ్ సందర్శించారు. ఈసందర్భంగా నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన డి.మైథిలిను సన్మానించడం జరిగింది. మైథిలి జాతీయస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ శ్రీనివాస రామానుజన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జరగబోయే కార్యక్రమాలలో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన గణిత శాస్త్రానికి సంబంధించి పాఠ్యాశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వాటిని చూసి రాజేంద్రసింగ్ విద్యార్థులందరిని అభినందించారు. కార్యక్రమంలో నేషన్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత నయీమొద్దీన్, పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌గౌడ్, గణితశాస్త్ర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెబ్బేటి విష్ణువర్ధన్‌రెడ్డి



**వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలంలో జిల్లా అధ్యక్షుడు ఎ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో మాజీ శాసన సభ్యులు డా.రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, బి.కృష్ణ సమక్షంలో సీనియర్ నాయకులు పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించి, నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన పెబ్బేటి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లా డుతూ 2009 ఎన్నికల్లో లోక్ సత్తా పార్టీ నుండి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని, 2013 సంవత్సరంలో కేంద్ర హోమ్‌శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వ ర్యంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. బీజేపీ వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా పని చేయడం జరిగిందని, పార్టీకి నేను చేస్తున్న సేవలను గమనించిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ పార్టీ విస్తరణకు కృసి చేస్తానని నాకు ఈ అవకావం కల్పించిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్‌గౌడ్, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి పరుశురాం, బీజేపీ 2వ వార్డు కౌన్సిలర్ రమాదేవి, వాణిజ్య సెల్ జిల్లా కో కన్వీనర్ గోపినాథ్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూ రు రాము, మామిళ్లపల్లి రాయన్న, యువ మోర్చ పట్టణ అధ్యక్షుడు గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మహిళా సమస్యల సాధనకై ఉద్యమించాలని ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఈ పాలనలో మహిళలకు రక్షణ లేదని ఆమె విమర్శించారు. బీజేపీ పాలన 9సంవత్సరాల కాలంలో మహిలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు అధికమవుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. బీజేపీ పాలనలో నిత్యవసరాల ధరలు పెరిగిపోయాయయని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటీకరణ చేయడం జరిగిందని మండిపడ్డారు. మహిళలకు ఇచ్చిన మామీలను అమలు చేయడంలేదని ప్రభుత్వాల వ్యతిరేకంగా మహిళలను సంఘటిత దశల వారి పోరాటాన్ని సిద్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా మహాసభలు కేరళ రాష్ట్రంలో తిరువనంతపురంలో జనవరి 6నుండి 9వరకు జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమీవేశంలో జిల్లా అధ్యక్షురాలుఉమా,సహాయ కార్యదర్శి సాయి లీల,ఉపాధ్యక్షురాలు కవిత, సభ్యులు చిట్టెమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు

**మహబూబ్‌నగర్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి 300 కోట్లతో 1000 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి హరీష్‌రావును, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములును సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్, సభ్యులు నరహరి, భారత్‌చారి, రవింద్రచారిలు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు.

## పాఠశాలకు డ్యూయల్ బల్లలు, బ్లాక్ బోర్డులు అందజేత

**బిజినేపల్లి,డిసెంబరు22 ప్రభాతవార్త:** మండలంలోని ఖానాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్నేహ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ. 3 లక్షల విలువైన 51 డ్యూయల్ బల్లలు, బ్లాక్ బోర్డులను గురువారం ఆ సంస్థ ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, లింగారెడ్డి, సుధాకర్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఎంతో సంపాదించి వారి ఆస్తులను పెంచుకుంటారే తప్ప ప్రజలకు సేవచేసే గుణం ఉండదని అందుకు భిన్నంగా రాంరెడ్డి అనే వ్యక్తి స్నేహ ఫౌండేషన్ ద్వారా వివిద పాఠశాలలకు మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ఎదుగుదలకు చేయూతనిస్తున్నారని అలాంటి సేవాగుణం గల వ్యక్తులు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారని అన్నారు. అంతకుముందు ఎంపిటిసి రఘుమారెడ్డి మాట్లాడుతూ ఎందరికో ఉపాధి కల్పిస్తున్న స్నేహ ఫౌండేషన్ వారు ఖానాపూర్ గ్రామానికి ఇంతపెద్ద మొత్తంలో సామాగ్రిని సమకూర్చినందుకు గ్రామ ప్రజలు అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్‌రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ కావలివెంకటయ్య, గ్రామపెద్దలు వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, వెంకటస్వామి, రాములు, ఊశన్న పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 22 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 20 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యదికంగా రూ.1850 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. అలాగే 11 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ కందులకు అత్యధికంగా రూ.6829 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధర పలికింది. 118 కింటాళ్ళ ఆముదాలను రైతులువిక్రయానికి తీసుకవచ్చారు. అతిఎక్కువగా కింటాల్ ఆముదాలకు రూ.6500 ధర పలికింది. అతితక్కువగా రూ.6421 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## శ్రీ చింతల వెంకటేశ్వర స్వామి దేవస్థాన ధ్వజస్థంభ పునఃప్రతిష్ట

**పెబ్బేరు,డిసెంబర్22 ప్రభాతవార్త:** మండలంలోని రంగాపూర్ గ్రామంలో శ్రీ చింత వెంకటేశ్వరస్వామి దేవస్థాన ధ్వజస్థంభ ప్రతిష్ట కోసం జడ్పీటీసీ పద్మ భర్త పెద్దింటి వెంకటేష్ అమ్మ కీర్తిశేషులు పెద్దింటి చెన్నమ్మ జ్ఞాపకార్థం రూ.50వేల వితరణ చేయడం జరిగింది. వెంకటేష్ కుటుంబ సభ్యులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జానంపల్లి వాసిరెడ్డి, శెట్టిరామలింగయ్య, గిరెడ్డి మాధవ రెడ్డి, కేశనాక బోజ్జన్న, సంధ్యాపాగ చిన్న రాయుడు, మసీదు కురుమన్న, ఆంజనేయులు, మేస్త్రీ శాంతయ్య, మేస్త్రీ నక్క రాములు, మేస్త్రీ రవి సాగర్, ఈడిగి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ ఫలాలతో తయారైన వస్తువులను మంత్రికి అందజేసిన రామావత్ వాల్యనాయక్

**రాజాపూర్,డిసెంబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ద్వారా అటవి సాయుధ ఫలాలతో తయారయ్యే సహజ సిద్ధమైన తేనె, ఆలోవెరా సబ్బులు, శాంపులు మొదలైన వస్తువులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావుకు తెలంగాణ రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పోరేషన్ ఛైర్మన్ రామావత్ వాల్యానాయక్ అందజేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలులక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

## గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ అడుగుజాడల్లో నడవాలి

**లింగాల,డిసెంబరు 22 ప్రభాతవార్త:**విద్యార్థులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అడుగుజాడల్లో పయనించాలని ప్రధానోపాధ్యాయులు గణేష్ కోరారు. గురువారం మండల పరిధిలోని శాయిన్‌పేట యుపిఎస్ పాఠశాలల గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవినాయక్, వాలంటీర్లు నందిని, సరస్వతి, గౌస్, యశోదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్‌గా ఊర్కొండ జెడ్పీటీసీ శాంతకుమారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ నూతన జెడ్పీ చైర్ పర్సన్‌గా ఊర్కొండ మండల జెడ్పీటీసీ శాంతికుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ప్రకటించారు. గురువారం ఉదయం జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోని లెక్చరర్ హాల్-2లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపిక చేశారు. ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ నుంచి 16 మంది జెడ్పీటీసీలు, కాంగ్రెస్ నుంచి ముగ్గురు జెడ్పీటీసీలు మొత్తం 19 మంది జెడ్పీటీసీలు హజరయ్యారు. జెడ్పీ చైర్మన్ ఎంపికకు అవసరమైన కోరం హజరు కావడంతో ప్రిసైడింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ పరక్ష విధానం ద్వారా జెడ్పీ చైర్ పర్సన్ ఎంపిక ఉంటుందని ఏ పార్టీ నుంచి కూడా ఫారం ఏ లదా ఫారం బి ఇతరత్ర ఫారాలు అందలేదని తెలుపుతూ సభ్యులు ఒకరు ప్రతిపాదిస్తే మరొకరు బలపర్చాల్సి ఉంటుందని సభ్యులకు తెలిపారు. ఇందుకు అనుగుణంగా తిమ్మాజిపేట జెడ్పీటీసీ సభ్యులు దయాకర్‌రెడ్డి ఊర్కొండ మండల జెడ్పీటీసీ సభ్యురాలు శాంతకుమారి పేరును జెడ్పీ చైర్‌పర్సన్‌గా ప్రతిపాదించగా పెద్దకొత్తపల్లి జెడ్పీటీసీ గౌరమ్మ బలపార్చురు. శాంతకుమారి పేరు తప్ప మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో శాంతకుమారిని జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ప్రత్యేక సమావేశానికి పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, కల్వకుర్తి శాసన సభ్యులు జైపాల్‌యాదవ్, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ మనుచౌదరిలు హజరయ్యారు. జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ నూతనంగా ఎన్నికైన జెడ్పీ చైర్‌పర్సన్ శాంత కుమారికి నియామక పత్రాన్ని అందించారు.



జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారికి నియామక పత్రం అందజేస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానంలో చోరీ

- 5కిలోల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్ళిన దుండగుడు
- చోరీకి గురైన ఆభరణాల విలువ రూ.3.50లక్షలు
- సిసిపుటేజిలో రికార్డు అయిన దొంగతనం జరిగిన తీరు



వెండి ఆభరణాల అలంకణలో చిన్నరాజమూర్ ఆంజనేయస్వామివారు(ఫైల్)



దేవస్థానంలో వెండి ఆభరణాలను దుండగుడు ఎత్తుకెళ్తున్న తీరు సిసిపుటేజిలో రికార్డు అయిన దృశ్యం

**దేవరకద్ర డిసెంబరు 22 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న ప్రముఖ దేవాలయమైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో దొంగతనం జరిగింది. దేవస్థానంలో దాదాపు 5కిలోల వెండి ఆభరణాలు దొంగతన ఆయినట్లు నిర్ధారించారు. భ్రహ్మోత్సవాలు జరిగిన కేవలం వారంరోజులకే ఈ దొంగతనం జరిగింది. దేవస్థానంలో దుండ గుడు ఏ విధంగా దొంగతనం చేశాడో అక్కడున్న సిసిపుటేజిలో రికార్డు అయింది. దేవస్థానం అధికారుల కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి. చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని బుధ వారం రాత్రి పూజల అనంతరం తాళం వేసి వెళ్ళిపోయారు. అయితే గురువారం తెల్లవారుజామున పూజల కోసం వచ్చి చూస్తే దేవస్థానం తలుపులు తెరచిఉన్నాయి.దీంతో దేవస్థానం చైర్మెన్ గోపాల చారి.ఈఓ ప్రసాద్ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకొన్న పోలీసులు దేవస్థానం వద్దకు వచ్చి అక్కడున్న సిసిపుటేజిని పరిశీలించారు. మాస్కు ధరించిన ఓ దుండగుడు అతి చాకచక్యంతో దేవస్థానం గర్భగుడికున్న తలుపును తెరచి స్వామి వారికి అలంకరించిన వెండి ఆభరణాలను ఎత్తుకెళ్ళిన తీరు సమయంతో సహా సిసిపుటేజిలో స్పష్టంగా కనిసిపించింది.

**దుండగుడు ఎత్తుకెళ్ళిన వెండి ఆభరణాలు ఇవే:** చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం తెల్లవారుజామున దుండగుడు ఏ వస్తువులను ఎత్తుకెళ్ళాడో దేవస్థానం అధికారులు,చైర్మెన్,పురోహితులు గుర్తించారు. గర్భగుడిలోని స్వామివారికి అలంకరించిన వెండి గధ,2 వెండి కిరీటాలు,3 బేతాలు,ఒక చక్ర ం దుండగుడు ఎత్తుకెళ్ళినట్లు నిర్ధారించారు. దొంగతనం జరిగిన వెండి ఆభరణాలు దాదాపు 5 కేజీల వరకు ఉంటాయని నిర్ధారించారు. వీటి విలువ దాదాపు 3.50లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ విషయంపై పోలీసులకు దేవస్థానం చైర్మెన్ గోపాలచారి. ఈఓ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భగవంతరెడ్డి తెలిపారు.

## అంతర్‌జిల్లా దొంగల అరెస్ట్

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు, రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ గిరిబాబు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ



అంతర్ జిల్లా దొంగల ముఠా

**వెల్దండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఆరుగురు వ్యక్తులు ఒక గ్యాంగ్‌గా ఏర్పడి అక్కడక్కడ గ్రామాల్లో తిరుగుతూ అక్కడి వ్యక్తులతో నమ్మకంగా ఉంటూ ట్రాక్టర్లు, పాత ఇనుప సామాన్లు, ఇండ్ల నిర్మాణల వద్ద చోరీలకు పాల్పడిన నిందితులను పోలీసులు పట్టుకొని కటకటాలకు పంపారు. వెల్దండ పోలీస్ సర్కిల్ పరిధిలోని చారకొండ మండలంలో ఒక ట్రాక్టర్, ట్రాలీ, బోరు మోటార్లు, ఇనుము ఇతర సామాగ్రిని చోరీ చేసిన 6 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు తెలిపారు. వెల్దండ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రామకృష్ణ, చారకొండ ఎస్ఐ కళ్యాణ్‌రావులతో కలిసి కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు నిందితుల వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లా దేవరకొండ మండలం కట్టెకొమ్ము తాండకు చెందిన దండుగుల నర్సింహ్మా, కోదాడకు చెందిన సంపంగి యాదగిరి,సంపంగి నవీన్,ఎన్ఆర్ కాలనీకిచెందిన సంపంగి రాజశేఖర్ అలియాస్ రవి, బాపూజీనగర్‌కు చెందిన పీట్ల శ్రీను, పిట్ల రాజు అలియాస్ రాజన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ వివరించారు. అక్టోబర్ 17న చారకొండ మండలానికి చెందిన రంజిత్‌కుమార్ ట్రాక్టర్ చోరీకి గురి కాగా 22న పోలీసులు కేసు నమోదు చేశారు. గత వారం రోజుల క్రితం చారకొండ ఎస్ఐ కళ్యాణ్‌రావు పెట్రోలింగ్‌లో భాగంగా మండల పరిధిలోని బోరుబండ తాండ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన దండుగుల నర్సింహ్మా, ఎస్.యాదగిరి, ఎస్.నవీన్, ఎస్.రాజశేఖర్, పి.శ్రీను, పి.రాజులను అదుపులోకి తీసుకొని నర్సింహ్మాను విచారించగా వారు అప్పటికే బోరు మోటార్‌తో పాటు తదితర వస్తువులను చోరీ చేసి బోలెరో వాహనంలో తరలిస్తుండగా పట్టుబట్టినట్లు పేర్కొన్నారు. విచారణలో రంజిత్‌కుమార్ ట్రాక్టర్ చోరీ విషయాన్ని ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ట్రాక్టర్ చోరీ విషయానికి సంబంధించి మరో నిందితుడు ఏడుకొండలు పరారీలో ఉన్నారని తెలిపారు. ట్రాక్టర్ చోరీతో సంబంధం ఉన్న మరో ఇద్దరు నిందితులు శ్రీరాములు, ఓర్సు రవిలు ఇప్పటికే మరో కేసులో నిందితులుగా ఉండి సూర్యపేట జైలులోశిక్ష అనుభిస్తున్నారన్నారు. వీరుదొంగలించిన ట్రాక్టర్ ఇంజన్ స్క్రాప్‌కు విక్రయించారని, ట్రాలీ కల్వకుర్తి మండలం పంజుగులలో ఉన్నట్లు సమాచారమివ్వగా.. ఎస్ఐ కళ్యాణ్‌రావు వెళ్లి పరిశీలించగా ట్రాక్టర్ వద్ద పీ.రవి, పీ.శ్రీనులు పట్టుబడినట్లు తెలిపారు. జిల్లాలో వీరు నాలుగు చోరీలకు పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. ఇది వరకే వీరందరు పలు కేసుల్లో నిందితులుగా ఉండి జైలు జీవితం గడిపినట్లు సూచించారు. వీరి నుంచి దాదాపు రూ.4లక్షలకు పైగా గలవస్తువులను రికవరి చేసినట్లు, చోరీ కేసును చేధించిన వెల్దండ సీఐ రామకృష్ణ, ఎస్ఐ కళ్యాణ్‌రావులు, పోలీస్ సిబ్బంది హరిలాల్, కిశోర్‌రెడ్డి, మురళీకృష్ణ, రేణయ్య, అరుణాచాలం, నాగమల్లయ్యలను జిల్లా ఎస్పీ మనోహర్ అభినందించడంతో పాటు రివార్డులను అందిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## చిన్నారెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వొద్దు

**తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరుగుతుందని వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున గత దశాబ్దాల కాలంలో ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన చిన్నారెడ్డి దళితులు చెందిన లేవని పట్టా భూములు ప్రభుత్వ కార్యాలయానికి ఉద్దేశ పూర్వకంగా లావాస్ పట్టా భూములు దళితుల భూములను ఉపయోగించుకున్నాడు. ఉద్దేశపూర్వకంగా వనపర్తి నియోజకర్గంలో ప్రతి గ్రామం మండలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ దళిత కార్యకర్తలకు ఎలాంటి ఉన్నతమైన నామినేట్ పోస్టులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని జెండాలు మోయడం జిందాబాద్‌లు కొట్టడం పోస్టర్లు అంటీయడం దళిత ప్రజలకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం పరంగా గాని లెటర్ రాయించి అధికారులకు ఫోన్ చేయడం గాని చెప్పదని అన్నారు. వనపర్తి నియోజకవర్గం ప్రజలు మూడునాలుగు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలవడానికి చిన్నారెడ్డి కి కృషి చేసిన ప్రజలు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకూడదు వనపర్తి నియోజకవర్గం ప్రజలు ఆయన గెలిపించి అలసినోయారని కాంగ్రెస్ పార్టీ తరుపున కొత్తవారికి వనపర్తి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ ఒక ప్రకటనలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ని, స్టేట్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా కోరుతున్నానని ఆయన తెలిపారు.

## గురుకుల ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించండి

**● బీసీ గురుకుల పని వేళలు మార్చండి : టీఎస్‌యుటీఎఫ్ డిమాండ్**

**పెబ్బేరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి చదువుల పేరిట ఉపాధ్యాయులు, విద్యార్థులపై కలిగిస్తున్న తీవ్రమైన మానసిక ఒత్తిడిని నివారించాలని, ఒత్తిడితో విద్యార్థులు ఆత్మహత్యలు, ఉపాధ్యయుల మరణాలను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెబ్బేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కురుమన్న, నరసింహులు గురువారం డిమాండ్ చేశారు. ఒకేసారి లెక్కకు మిక్కిలి గురుకుల పాఠశాలలను అద్దె భవనాలలో ఏర్పాటు చేశారని విద్యార్థులు అరకొర వసతి సౌకర్యాలతోనే సతమతమౌతున్నారని అన్నారు. నైవాసిక విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులకు కూడా వసతి కల్పించాల్సి బాధ్యత ప్రభుత్వనిదే కానీ రెసిడెన్షియల్ క్వార్టర్స్ లేక పోగా కనీస విశ్రాంతి సౌకర్యాలు కూడా లేవని అన్నారు. మహిళలతో రాత్రి వేళల్లో పర్యవేక్షక అధ్యయనం విధులు ముగించుకొని వెళ్లే సందర్భంలో ఉపాధ్యాయులు తరుచుగా రోడ్డు ప్రమదాలకు గురవుతున్నారని అన్నారు. ఆ క్రమంలోనే సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ బీసీ గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గీత రాత్రి విధులుముగించుకొని ఆటోలో ఇంటికివెళ్తున్న సందర్భంలో ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందారని గుర్తు చేశారు. ఇది వరకు జరిగిన రోడ్డు ప్రమదాల్లో కూడా పలువురు తీవ్రంగా గాయపడ్డారు అని కొందరు మరణించారని పని ఒత్తిడి కారణంగా కొందరు గుండెపోటు తో మరణిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు అన్ని సొసైటీల్లో పని వేళలు కొంత మార్పు చేసినప్పటికీ, మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల పని వేళలు మాత్రం నైవాసిక పద్ధతిలో ఉదయం 6.45 నుండి రాత్రి 9గంటల వరకు ఉండాల్సి ఉంటుందని అన్నారు. వారంలో 2,3రోజులు రాత్రి పూట బస కూడా చేయాల్సి వస్తుందని వాపోయారు. హౌస్ మాస్టర్, డిప్యూటీ వార్డెనన తదిత విధులతో బోధన కంటే బోధనేతర పనులే అధికమయ్యాయని. గురుకుల విద్యా సంస్థలు ఆశించి ఫలితాలు సాధిస్తూ చిరకాలమనగలగాలంటే ఉపాధ్యాయులనుఒత్తిడికి దూరం చేయాలని అన్నారు. బోధనేతర విధులను తగ్గించాలని, పాఠశాలలకు శాశ్వత వసతి కల్పించాలని, పాఠశాల ఆవరణలోనే ఉపాధ్యాయులకు నివాసవసతి కల్పించాలని, అప్పటివరకు పని వేళల్లో మార్పు చేయాలని టీఎస్ యుటీఎఫ్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెలాకారులోగా పని వేళల మార్పుపై నిర్ణయం తీసుకోకుంటే మరోసారి రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. బుధవారం రాత్రి మరణించిన హుజూర్‌నగర్ ఎంజెపీ ఉపాధ్యాయురాలు గీత మృతికి టీఎస్‌యుటీఎఫ్ కమిటీ పక్షాన సంతాపం ప్రకటించారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

**కొత్తకోట,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో గురువారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులతో ఎంపీపీ గుంతమౌనిక పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ క్రైస్తవులకు అతి పెద్ద పండుగ క్రిస్మస్ అనిఅలాంటి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు కానుకను అందజేస్తుందని, ఎప్పుడు యేసుప్రభు దీవెనలు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలకు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కోటేశ్వర్ రెడ్డి, రమేష్,మన్యంకొండ, బాబు, కృష్ణ కుమార్, కురుమూర్తి,క్రిష్ణ మూర్తి,అశోక్, రాకేష్ పాల్గొన్నారు.

## బాల్య దశలోనే పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రవీందర్

**పెబ్బేరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెబ్బేరులో శ్రీనివాస్ అయ్యంగార్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గణితశాస్త్ర ప్రదర్శనను జిల్లా విద్యాధికారి రవీందర్ ప్రారంభించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డీఈఓ రవీందర్ మాట్లాడుతూ బాల్య దశలోని పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహజసిద్ధంగా ఉండే పట్టుదల, శ్రద్ధ అంకిత భావం మొదలగు వాటిని విద్యార్థి దశనుండే అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. పాఠశాల దశలోనే క్రమశిక్షణ,నైతిక విలువలు తల్లిదండ్రులు, గురువులు పెద్దపట్ల గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని, జీవితంలో ఉన్నత స్థితికి రావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాన్ని సాధించడానికి పాఠశాల విద్య పునాదిగా ఉంటుందని డీఈఓ అన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను సందర్శించివిద్యార్థులు ప్రదర్శించిన మ్యాజిక్ షో ను ప్రశంసించారు. విద్యార్థులు చక్కటి ప్రతిభాపాటవాలను ప్రదర్శించారని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాములు, గణిత ఉపాధ్యాయులు మద్దిలేటి,వరప్రసాద్, అరుణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీవిద్య,కృష్ణయ్య,రంగారెడ్డి, సుమిత్రమ్మ,బాలరాజు,జ్ఞానలక్ష్మీ,బీసన్న, స్వామన్న,శ్రీనివాస్‌గౌడ్,రమణమ్మ, పుష్పకుమారీ, నాగేంద్ర, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసి నల్ల బజార్‌ను అడ్డుకోవాలి

**● భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. దీంతో బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. గురువారం వనపక్తిలోని ఆమె స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వనపర్తి జిల్లాతో ప్రజాపంపిణీ బియ్యం బ్లాక్ మార్కెట్ సంఘటనలు ఉంటున్నాయని అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద 57 క్వింటాళ్ల రేషన్ బియ్యాం పట్టు బ్రపడగా, గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం మల్లాపూర్ తాండా సమీపంలో 40సంచుల బియ్యం సీజ్ చేశారని అన్నారు. తాజాగా వనపర్తిలో ఒక రైసిమిల్‌లో 590 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారని, జల్లాఘణపూర్‌లో ఆటోలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఇంకాపలు చోట్ల సంఘటనలు జరిగాయని అన్నారు. దీనికి మూలం రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేయడమేనన్నారు. పేదలు, రైతులు సన్న బియ్యానికి అలవాటు పడ్డారని దొడ్డు బియ్యం తినలేక కిలో 10 రూపాయలకు అమ్మి సన్న బియ్యం కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం 30కి కొని పంచితే, కిలో 10కి అమ్మడంతో ప్రజాధనం దళారులు, మిల్లర్ల పాలవుతుందని ఆరోపించారు. సన్న బియ్యం ఇస్తే ప్రజలు అమ్మరని, బ్లాక్ మార్కెట్ మాటే ఉండదని అన్నారు. సన్న బియ్యం పెద్దఆర్థిక భారంకూడా కాదని అన్నారు. ప్రభుత్వం దొడ్డు వరి ధాన్యం క్వింటాళు 2060, సన్నబియ్య 2040 మద్దతు ధరకు కొంటుందని గుర్తు చేశారు. దొడ్డుకంటే సన్నల్లకే ధరతక్కువ అని అన్నారు. సమావేశంలో నాయకులు వెంకటమ్మ, జయమ్మ,ల ఆవణ్య, చిన్న కురుమయ్య, మణ్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**కొత్తకోట,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురైన కనిమెట్ట గ్రామానికి చెందిన కావలి స్వర్ణ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును బాదిత కుటుంబ సభ్యుడు ఆంజనేయులు ఎంపీపీ గుంత మౌనిక రూ.16వేల చెక్కును ఆమె అందజేశారు. ఈ సందర్భంగా మె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేదోడు వాదోడుగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కరోనా సమయంలో కూడా రైతు భీమా, రైతు బంధు పథకాలను కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పరమేష్, కోటేశ్వర్‌రెడ్డి,పరుశురాం,మందబాబు,సురేష్ కుమార్,వెంకట్ రాములు, రమేష్, శివచారి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న ఎంపీపీ గుంత మౌనిక